'పది' ఫలితాల్లో తగ్గిన ఉత్తీర్ణత శాతం

- నిరాశాజనకంగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు
- పైచేయి సాధించిన బాలికలు
- 592 మార్కులతో ప్రతిభ చూపిన 'దుర్గం' జెడ్పీ స్కూల్ విద్యార్థిని ఝూన్సీ


ఝూన్సీ (592)


జే.కావశ్రీ (590)


అమీర ఫర్వీన్ (589)


సీ.ముస్కాన్ (589)


అక్షయ, కేజీబీవీ (587)


జి.రిషిత (586)


అనూష (580)


పవన్‌కుమార్ (578)


పి.విగణ కార్తీక (575)


శ్రీచైత్ర. (575)

రాయదుర్గంటౌన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. గత ఏడాది కంటే రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది దాదాపు 14 శాతం మేర తగ్గింది. పట్టణంలోని 5 మున్సిపల్ పాఠశాలలు, 5 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మొత్తం 10 పాఠశాలల్లోని 870 మంది విద్యార్థులకు గాను 558 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (64.14 శాతం) సాధించారు.

పాఠశాలల వారిగా ఉత్తీర్ణత వివరాలు

పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 233 మందికి గాను 172 మంది ఉత్తీర్ణ సాధించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో 97 మందికి గాను 84 మంది , ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 120 మందికి 68 మంది, కేజీబీవీలో 41 మందికి 32 మంది, రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌లో 84 మందికి 74 మంది పాస్ అయ్యారు. బీజీ తిలక్ మున్సిపల్ హైస్కూల్‌లో 75 మందికిగాను 49 మంది, కల్లీమఠం మున్సిపల్ హైస్కూల్‌లో 104 మందికి గాను 58 మంది, రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో 68 మందికిగాను 24 మంది, అభ్యుదయ మున్సిపల్ హైస్కూల్‌లో 39 మందికి 7 మంది, ఉర్దూ ఎయిడెడ్ స్కూల్‌లో 14 మందికి గాను 9 మంది ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఝూన్సీ 592 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచి శభాష్ అనిపించింది. అలాగే రాజీవ్ గాంధీ ఉర్దూ మున్సిపల్ హైస్కూల్‌లో అమీర పర్వీన్ (589) ద్వితీయ స్థానం, కేజీబీవీకి చెందిన అక్షయ (587) తృతీయస్థానాల్లో నిలిచారు.

రాయదుర్గం రూరల్‌లో 44.91 శాతం

రాయదుర్గం మండలంలోని 7 ప్రభుత్వ హైస్కూళ్లలో 265 మంది విద్యార్థులకుగాను 119 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నాగమణి తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 44.91 శాతం ఉత్తీర్ణత పొందినట్లు పేర్కొన్నారు. వీరిలో 59 మంది బాలురు, 60 మంది బాలికలు ఉన్నారన్నారు. రాయదుర్గం మండలంలోని ఆవులదట్ల జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎం.దిలీప్ 574, జి.గణేష్ 553 మార్కులతో టాపర్లుగా నిలిచారు.

బొమ్మనహాళ్‌లో 44 శాతం ఉత్తీర్ణత

బొమ్మనహాళ్: మండలంలోని పదో తరగతి పరీక్షల్లో 44 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓలు మల్లికార్జున, వీరన్న తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 742 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 326 మంది విద్యార్థులు పాస్ అయినట్లు పేర్కొన్నారు. బొమ్మనహాళ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. విగణ కార్తీక 575 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఉద్దేహాళ్ ఉన్నత పాఠశాలకు చెందిన బి. అమృత లక్ష్మి 572 మార్కులు, గోవిందవాడ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. మౌనిక 566 మార్కులు సాధించింది.

కణేకల్లు మండల టాపర్ జే.కావశ్రీ

కణేకల్లు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు తమ సత్తా చాటారు. కణేకల్లులోని శ్రీవిద్యానికేతన్, నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన జే.కావశ్రీ 590 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. నేషనల్ స్కూల్‌కు చెందిన సీ.ముస్కాన్ 589, శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన జి.రిషిత 586, వరుణ్‌తేజ 586 మార్కులతో మూడోస్థానంలో నిలిచారు. జే.వర్షిత 585, కె.గంగా భవానీ 583, కె.శివశంకర్ 583, సీ.కావ్య 580 మార్కులు సాధించారు. మండలంలోని కణేకల్లు జెడ్పీబాలుర, బాలికలు, మోడల్ స్కూల్, కేజీబీవీ, గురుకుల పాఠశాల, బ్రహ్మసముద్రం, గెనిగెర, యర్రగుంట, హనకనహాళ్, మాల్యం, పూలచెర్లతో పాటు వివిధ స్కూళ్లలో 970 మందికి గాను 590 మంది ఉత్తీర్ణులయ్యారు.

సత్తాచాటిన గురుకుల పాఠశాల విద్యార్థులు

డి హీరేహాళ్ (రాయదుర్గం): డీ.హీరేహాళ్ మండలంలోని ఎంజేపీ గురుకల పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. దివ్య అనే విద్యార్థినీ 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. 39 మంది పరీక్షలు రాయగా 34 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అలాగే డి హీరేహాళ్ జెడ్పీ హెచ్ఎస్ కు చెందిన ఎం శాంతి 587 మార్కులతో ద్వితీయస్థానం సాధించారు. బాలమేధావి ప్రైవేటు పాఠశాలకు చెందిన జెష్ను 572 మార్కుతో తృతీయ స్థానం సొంతం చేసుకుంది. మండలంలోని 12 జెడ్పీ ఉన్నత, ఎంజేపీ, కేజీబీవీ, బాలమేధావి స్కూల్ కలుపుకుని 634 మంది పరీక్షలు రాయగా 324 మంది ఉత్తీర్ణత చెందారు. మండల టాపర్‌గా నిలిచిన వారిని ఎంఈఓ లక్ష్మన్న అభినందించారు.

49 శాతం మంది విద్యార్థులు పాస్

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న 11 జెడ్పీ ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న 549 మంది విద్యార్థులకు గాను 280 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగమణి తెలిపారు. ఎంజేపీ పాఠశాలలో చదువుతున్న అనూష 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. నేత్రపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జ్ఞానేశ్వరి 547, హెచ్.ఆర్.జ్యోతి 536, భూపసముద్రం పాఠశాలలో చదువుతున్న సంధ్య 516, గోనబావి పాఠశాలలో చదువుతున్న రూపేష్ 510 మార్కులు సాధించారన్నారు.

కేజీబీవీలో 68 శాతం మంది పాస్


బోయ వాణి(570)


చందన(555)


సింధూ (562)


ప్రియాంక (554)


వి. మహేష్(584)


కే. భరత్(562)


డి. చందన(562)


కేసీజీహెచ్ పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను అభినందిస్తున్న టీచర్లు

కళ్యాణదుర్గం: పది పబ్లిక్ పరీక్షల్లో కేజీబీవీ పాఠశాల టాప్‌లో నిలిచింది. పాఠశాలలో మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 26 మంది(68 శాతం) పాసయ్యారు. ఇందులో నలుగురు విద్యార్థినులు 500 మార్కులు సాధించగా సాయి సృజన 535 మార్కులు పొందింది. జెడ్పీహెచ్ఎస్ మల్లికార్జునపల్లిలో 61 శాతం ఫలితాలు సాధించగా జి.కళ్యాణి 519 మార్కులను సాధించింది. ఏపీ మోడల్ పాఠశాలలో 59 శాతం ఉత్తీర్ణత కాగా 8 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారు. ఇందులో టి.భావన 575 మార్కులు పొందింది. జెడ్పీహెచ్ఎస్ ముదిగల్లులో 58 శాతం, జెడ్పీహెచ్ఎస్ గోళ్లలో 56 శాతం, జెడ్పీహెచ్ఎస్ నారాయణపురంలో 56 శాతం ఉత్తీర్ణత సాధించగా ఇందులో బి.లావణ్య 551 మార్కులు సాధించింది. జెడ్పీహెచ్ఎస్ దురదకుంట 54 శాతం, జెడ్పీహెచ్ఎస్ గరల్స్ కళ్యాణదుర్గం 52 శాతం ఉత్తీర్ణత సాధించగా ఇందులో హెచ్.షర్మిళ 572 మార్కులు పొందింది. కేసీజీహెచ్ కళ్యాణదుర్గంలో 48 శాతం ఉత్తీర్ణత సాధించగా జె.వీణ 583 మార్కులను సాధించింది. పాఠశాలలో 21 మంది విద్యార్థులు 500 మార్కులను సాధించడం గమనార్హం. జెడ్పీహెచ్ఎస్ పాలవాయిలో 46 శాతం, జెడ్పీహెచ్ఎస్ ఈస్ట్ కోడిపల్లి 43 శాతం, జెడ్పీహెచ్ఎస్ ముద్దినాయనపల్లి 42 శాతం, జెడ్పీహెచ్ఎస్ పాపంపల్లి 33 శాతం, జెడ్పీహెచ్ఎస్ నార్త్ ఉన్నత పాఠశాలలో 31 శాతం ఉత్తీర్ణత సాధించాయి. కాగా పాఠశాలలో మోతి రెహ్మాన్ 518 మార్కులు సాధించాడు. జెడ్పీహెచ్ఎస్ చాపిరిలో 29 శాతం, చివరగా అతి తక్కువ ఉత్తీర్ణత శాతాన్ని మారెంపల్లిలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 24 మంది విద్యార్థులకు గానూ కేవలం నలుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక గోల్డెన్ బెల్స్ 93 శాతం ఉత్తీర్ణత సాధించగా ఇందులో బి.విష్ణువర్ధన్, ఎం. సాయి మోక్షిత్, వి.మధుమిత, ఎ.మృజ్వల 570 మార్కులు సాధించారు. నారాయణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా జి.తరుణేశ్వర్ 586 మార్కులను సాధించారు. శ్రీ చైతన్య పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించగా సుబ్రగణేష్ కుమ్మర 592 మార్కులు సాధించారు. ఎస్ఎల్‌వీ పాఠశాలలో 93 శాతం ఉత్తీర్ణత సాధించగా బీఎస్ రుహాన్ అక్మల్ 576 మార్కులు పొందారు. లిటిల్ రోజెస్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా జి.పవన్ కుమార్ 563 మార్కులు సాధించారు. జ్ఞాన భారతి విద్యా సంస్థల్లో 84 శాతం ఉత్తీర్ణత సాధించగా ఎం.నంద కిశోర్ 562 మార్కులు సాధించారు. ఎస్ఆర్‌బీవీ పాఠశాలలో 82 శాతం ఉత్తీర్ణత సాధించగా రాయల సాయి ప్రహర్ష 451 మార్కులు సాధించారు. శ్రీ వివేకానంద ప్రైవేట్ పాఠశాలలో 81 శాతం ఉత్తీర్ణత సాధించగా బి.శిరివెన్నెల 553 మార్కులు సాధించింది.

బ్రహ్మసముద్రం: టెన్త్‌లో మండలవ్యాప్తంగా 470 మందికి 250 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పిల్లలపల్లి జెడ్పీహైస్కూల్ విద్యార్థిని చందన 555, గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం .జయచంద్రిక, 535, ఎస్ కోనాపురం జెడ్పీహైస్కూల్ విద్యార్థి జి.యశ్వంత్ 528 మార్కులు సాధించినట్లు ఎంఈఓ ఓబుళపతి, ఎంఈఓ -2 క్రిష్టానాయక్ తెలిపారు.

కుందుర్పి: టెన్త్‌లో ఎనుములదొడ్డి హైస్కూల్‌లో కవల పిల్లలైన సింధూపాటిల్ 562, ప్రియాంక పాటిల్ 554 మార్కులు సాధించారు. ఇదిలా ఉండగా వీరి తల్లి మంజుల 1997లో పాఠశాల టాపర్‌గా నిలవడం గమనార్హం.

శెట్టూరు: మండల వ్యాప్తంగా 12 ఉన్నత పాఠశాలల్లో 440 మందికిగాను 254 మంది(57.73 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. కునుకూరు జెడ్పీహైస్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. లక్ష్మంపల్లి విద్యార్థి మహేష్ 584, శెట్టూరు ఏపీ ఎంఎస్‌కు చెందిన కే. భరత్ 562, చెర్లోపల్లి పాఠశాల డి. చందన 562 మార్కులు సాధించారు.

మెరిసిన విద్యార్థులు


విద్యార్థినులను అభినందిస్తున్న ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ


షీజాకు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు, పాఠశాల కరస్పాండెంట్

ఉరవకొండ: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల్లో 52 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. 942 మంది పరీక్షలు రాయగా 495 మంది ఉత్తీర్ణత సాధించారు. సాహితి 561, గుణశేఖర్ 571, రిజ్వానా, యుగాంధర్, మహ్మద్ ఆఫ్రీద్ 584 మార్కులు సాధించారు. పూజ 573, సుమేరా 535, దేవిక 563, గాయత్రి 582 మార్కులు సాధించారు.

కూడేరు: మండల పరిధిలోని కరుట్లపల్లి హైస్కూల్‌కు చెందిన జయసూర్యరెడ్డి 556, కూడేరు హైస్కూల్‌కు చెందిన గాయాత్రి 528, జాహ్నవి 520 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్, హెచ్ఎం శ్రీదేవి అభినందించారు.

బెళుగుప్ప: బెళుగుప్ప ఉన్నత పాఠశాల విద్యార్థిని వై.ఈశ్వరి 574, టీ.మధుశ్రీ 568, జీ.ఫౌజియా 563 , సి.లావణ్య 560 , కె.అర్చన 556 మార్కులు సాధించారు. సత్తా చాటిన విద్యార్థులను ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ అభినందించారు. 370 మంది విద్యార్థులకు గాను 212 మంది పాస్ కావడంతో 57 శాతం ఉత్తీర్ణత నమోదైంది. శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థి హర్షవర్ధన్ 563 మార్కులతో సత్తా చాటాడని కరస్పాండెంట్ శ్రీనివాసులు, హెచ్ఎం సుమ పేర్కొన్నారు.

వివేకానంద విద్యార్థుల సత్తా

ఉరవకొండ: పదో తరగతి ఫలితాల్లో శ్రీవివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టణానికి చెందిన బాబయ్య, శర్మాస్ బేగం దంపతుల కుమార్తె షీజ 596 మార్కులు సాధించింది. బాబయ్య ధర్మవరం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విధులు నిర్వహిస్తున్నారు. ప్రహర్షిత, యామిని 588 మార్కులు సాధించింది. మొత్తం 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నాగరత్న, హెచ్ఎం రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.


మహ్మద్ ఆఫ్రీద్, 584


గాయత్రి 582


జయసూర్యరెడ్డి, 556


దేవిక,563

క్లుప్తంగా

ఘనంగా కొంతానపల్లి ఊరి దేవర


పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాయదుర్గం: మండలంలోని కొంతానపల్లిలో బుధవారం ఊరి దేవర ఉత్సవం వైభవంగా జరిగింది. రెండు రోజుల నుంచి గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు పుర వీధుల్లో ఘనంగా ఊరేగింపు చేపట్టారు. అమ్మవారికి జంతు బలులు ఇచ్చారు. ఎన్నో ఏళ్ల తర్వాత జాతర జరగడంతో వీధులన్నీ కిటకిటలాడాయి. వ్యవసాయ పొలాల్లోనూ టెంట్లు ఏర్పాటు చేసి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి గ్రామానికి చేరుకుని మండల కన్వీనర్ రామాంజినేయులు, వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్, కొంతనాపల్లి, కెంచానపల్లి సర్పంచులు విశ్వనాథ్‌రెడ్డి, బొజ్జి, నాయకులు మాజీ సర్పంచ్ నాగరాజు, పాటిల్ వెంకటరెడ్డి, వాల్మీకి హనుమంతరాయుడు, రుద్రముని తదితరులతో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ వీధుల్లో పర్యటించి అందర్నీ ఆప్యాయతగా పలకరించారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 11వ సచివాలయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప బుధవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది మూమెంట్ రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావాలన్నారు. సచివాలయ పరిధిలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని కౌన్సిలర్ల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత సిబ్బంది ఉంటుందని సూచించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శారదాదేవి, మంజునాథ, మున్సిపల్ ఏఈ ప్రతాప్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, నిజాముద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన జెడ్పీటీసీ


మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన జెడ్పీటీసీ మంజునాథ

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శెట్టూరు జెడ్పీటీసీ కే. మంజునాథ బుధవారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కళ్యాణదుర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వైఎస్ జగన్ సూచించినట్లు జెడ్పీటీసీ తెలిపారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్

కళ్యాణదుర్గం: ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని అనంతపురం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి జి.శివ ప్రసాద్ యాదవ్ సూచించారు. బుధవారం కళ్యాణదుర్గంలోని సబ్‌జైలును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఖైదీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బ్యారెక్‌లు, టాయిలెట్లు, వంటగది, స్టోర్ రూం, రికార్డులను పరిశీలించారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకునేందుకు స్థోమత లేని ఖైదీలకు లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రిటైర్నల్ లాయర్ ముత్యాలప్ప, న్యాయవాది మారెప్ప, డీఎల్ఎస్ఏ సిబ్బంది ప్రభాకర్, మారుతీప్రసాద్, కళ్యాణదుర్గం కోర్టు సిబ్బంది, జైలు అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం


బొమ్మనహాళ్: బొమ్మనహాళ్‌లో వెలసిన వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి కల్యాణాన్ని జరిపించగా అధిక సంఖ్యలో హాజరైన భక్తులు చూసి తరించారు. అలాగే స్వామివార్లను చంద్రప్రభ, హనుమంత వాహనాలపై ఊరేగించారు.


అ'పూర్వ' సమ్మేళనం


28 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

కణేకల్లు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1996–97లో పదో తరగతి చదువుకున్న వారందరూ అదే పాఠశాల వేదికగా బుధవారం కలుసుకున్నారు. ఉన్నత చదువులు అభ్యసించి వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడిన వారందరూ 28 ఏళ్ల తర్వాత ఒక్కటిగా కలవడంతో పాఠశాలలో సందడి నెలకొంది. తొలుత సరస్వతిదేవీ విగ్రహాన్ని స్కూల్ ఆవరణలో ప్రతిష్ఠించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులు హబీబ్, ఉమేష్, నాగభూషణం, శివచిక్కణ్ణ, గుర్రప్ప, సుబ్రహ్మణ్యం, చిక్కణ్ణను ఘనంగా సన్మానించారు. పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే ఎంఈఓ లక్ష్మణ్ణ, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఫజులున్నీషానూ సత్కరించారు.

ముష్కరులను కఠినంగా శిక్షించాలి


ఉరవకొండలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


కళ్యాణదుర్గంలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: పహల్గామ్‌లో మంగళవారం పర్యాటకులపై దాడి చంపిన ముష్కరులపై కఠినంగా శిక్షించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి పట్టణంలోని టీ సర్కిల్ వద్ద ముష్కరుల దాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ సుధీర్, మండల కన్వీనర్ గోళ్ల సూరి, కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, స్టేట్ మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ అబ్జల్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మమత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర దాడి పిరికిపంద చర్య

ఉరవకొండ: జమ్ముకశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. దేశభద్రతను దెబ్బతీసేలా ఈ దాడులు జరిగాయన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే విశ్వ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తు విజయవాడ నుంచి ఫోన్‌లో మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య అని, అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గమన్నారు.

శాంతి ర్యాలీ

ఉరవకొండ: పహల్గాం లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడిని ఖండిస్తూ బుధవారం రాత్రి ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు నరసింహులు, ఈడిగ ప్రసాద్, పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులు బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పార్టీ రూరల్, మండల సమన్వయకర్తలు ఓబన్న, ఎర్రిస్వామి రెడ్డి, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, సర్పంచ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

గార్లదిన్నె: బ్రహ్మసముద్రం మండలం కోనాపురానికి చెందిన దండు కరేగౌడ అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా వివరాలు.. దండు కరే గౌడ గార్లదిన్నెలో తమ చెల్లలు ఇంటికి ఈనెల 19న వచ్చి 20న ఇంటి నుంచి బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించలేదు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

భూములకు వేలం పాట

బెళుగుప్ప: రామసాగరంలోని రామస్వామి దేవస్థానం భూములకు బుధవారం ఈఓ బాబు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. రూ.1,27,000 వరకూ ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో అనంతపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి వన్నూర స్వామి, దేవదాయశాఖ సిబ్బంది ఆనంద్ , ఆదినారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కూడేరు: ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎంఎల్‌హెచ్‌పీలు కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. సమ్మెలో భాగంగా ఈనెల 16 నుంచి ఆన్‌లైన్ వర్క్ చేయడం లేదన్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నిర్దిష్టమైన జాబ్ చార్టును అందించాలని కోరారు.

విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

బెళుగుప్ప: వేసవి సెలవుల్లో విద్యార్థులు నీటి కుంటలు చెరువులు బావులు కాలువల వద్దకు వెళ్లొదని ఎంఈఓ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సన్‌రైజస్ పాఠశాలలో కాన్వకేషన్ ట్రెడిషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుడు నాగరాజుతో కలసి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు ఎర్రిస్వామి, భారతి, శివ, రషీదా, మమత, నాగవేణి, శిరీష, మాలశ్రీ, నవీన పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పౌష్టికాహారంతో ఆరోగ్యం

కుందుర్పి: పౌష్టికాహారంతో ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ రాధమ్మ పేర్కొన్నారు. బుధవారం కుందుర్పి, కంబదూరు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ, సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, సుశీల పౌష్టికాహార ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు లాభదాయకం

కుందుర్పి: చిరుధాన్యాల సాగు లాభదాయకమని ఏపీ సీఎస్ఎఫ్ డీపీఎం లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం తమ్మయ్యదొడ్డి, కుందుర్పి గ్రామాల్లో చిరుధాన్యాల సాగు, సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ రమేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఈనెల 30 లోపు ఈ–కేవైసీ చేయించుకోండి

కళ్యాణదుర్గం: రేషన్ లబ్ధిదారులు ఈనెల 30వ తేదీ లోపు ఈ–కేవైసీ చేయించుకోవాలని ఆర్డీఓ వసంత బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ- కేవైసీ పెండింగ్ ఉన్న లబ్ధిదారుల జాబితా రేషన్ షాపు డీలర్లు, వీఆర్వోలు, సీఎస్‌డీటీ వద్ద ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులు సంబంధిత డీలర్ వద్ద ఉన్న ఈ పాస్ యంత్రం, వీఆర్వో, సచివాలయ సిబ్బంది వద్దకు వెళ్లి పీఎస్‌డబ్ల్యూఎస్ మొబైల్ యాప్‌లో వేలిముద్రలు వేయాలని సూచించారు. కళ్యాణదుర్గం డివిజన్లో 50,623 మంది ఈకేవైసీ ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

వడ్డీతోనే రెన్యూవల్ చేయాలి

బెళుగుప్ప: కరువు రైతులకు బంగారు, పంట రుణాలను వడ్డీలను మాత్రమే తీసుకుని రెన్యూవల్ చేయాలని ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బీహెచ్ రాయుడు కోరారు. బుధవారం బ్యాంకర్లు, మండల తహసీల్దార్ షర్మిలకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఇబ్బందులు పడకుండా వడ్డీలతోనే రెన్యూవల్ చేసి సహకరించాలని సూచించారు. యుబీఐ బ్యాంక్ ఇన్‌చార్జ్ ఆఫీసర్ ప్రసాద్, ఏపీజీబీ మేనేజర్ ముస్తఫాకు వినతిపత్రం అందించారు. స్పందించిన బ్యాంకర్లు తమ ఉన్నతాధికారులకు నివేదికలను పంపుతామని పేర్కొన్నారు.

రన్నింగ్ రేస్‌లో ప్రతిభ

కూడేరు: ఏలూరు జిల్లాలోని హీల్ పారడైజ్ స్కూల్‌లో ఈనెల 21 నుంచి బుధవారం వరకు స్పెషల్ ఒలింపిక్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 26 జిల్లాల నుంచి బుద్ధిమాద్యం విద్యార్థులు పాల్గొన్నారు. కూడేరు హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న బాబా ఫక్రుద్దీన్ 50 మీటర్ల రన్నింగ్ రేస్‌లో ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచాడు. అదే విధంగా 10వ తరగతి చదువుతున్న సాయి కిరణ్ 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్ రేస్‌లో ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచి మెడల్స్, సర్టిఫికెట్లును పొందారు. స్కూల్ హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, ఐఈఆర్టీ మస్తానయ్యలు విజేతలను అభినందించారు.

ఉరవకొండ సీఓబీ డిపాజిట్‌దారులకు శుభవార్త

- తొలివిడతగా 1,120 మందికి రూ.4.20 కోట్ల చెల్లింపునకు సన్నాహాలు
- జిల్లా కో–ఆపరేటివ్ అధికారి అరుణ కుమారి వెల్లడి


వివరాలు వెల్లడిస్తున్న అరుణకుమారి

ఉరవకొండ: స్థానిక కో–ఆపరేటివ్ బ్యాంక్ (సీఓబీ డిపాజిట్‌దారులకు త్వరలో డబ్బు చెల్లించనున్నట్లు జిల్లా కోఆపరేటివ్ అధికారి అరుణకుమారి స్పష్టం చేశారు. దాదాపు 90 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర కలిగిన కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన నేపథ్యంలో ఎంతో కాలంగా తమ డబ్బు వస్తుందా? రాదా? అనే మీమాంసలో ఉన్న డిపాజిట్‌దారులకు ఈ ప్రకటన ఎంతో ఉపశమనం కలిగించింది. బుధవారం స్థానిక పాత గాంధీ చౌక్ వద్ద ఉన్న టౌన్ బ్యాంకు కార్యాలయంలో జిల్లా అధికారి అరుణకుమారి మాట్లాడుతూ.. బ్యాంకు పరిధిలో 4,811 మంది డిపాజిట్‌దారులు ఉన్నారని, వీరికి రూ.5,92,58,828 నగదు చెల్లించాల్సి ఉందన్నారు. తొలి విడతగా 1,120 మందికి రూ.4,20,30,645 చెల్లించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం డిపాజిట్‌దారులు తమ డబ్బు పొందేందుకు ఒరిజినల్ ఎఫ్‌డీ బాండ్స్, ఆధార్, పాన్ జిరాక్స్‌తో పాటు డిపాజిట్‌దారుడి ఇతర బ్యాంకులకు సంబంధించిన ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఇవ్వాలన్నారు. డబ్బు నేరుగా వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలోనే జమ అవుతుందన్నారు. బ్యాంకు పరిధిలో రూ.5 లక్షల కంటే ఎక్కువ డిపాజిట్ చేసిన వారు 26 మంది ఉన్నారన్నారు. అలాగే 3,665 మంది డిపాజిట్‌దారులు ఇప్పటికీ ఈకేవైసీ చేయించుకోలేదన్నారు. దీంతో వీరికి చెల్లించాల్సిన నగదు ఆలస్యమవుతోందన్నారు.